31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
శనివారం 23 మే 2026 పేజీలు : 8

## అర్ధరాత్రి వేళ నిఘా మరింత పటిష్టం

- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్
- జిల్లాలో ఆకస్మికంగా పెట్రోలింగ్ వ్యవస్థను తనిఖీ చేసిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22:** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాత్రి వేళ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు, దొంగతనాలు తదితర ఘటనలను అరికట్టేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించడంతో పాటు నైట్ బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జగిత్యాల, కోరుట్ల, మేడిపల్లి -2లో

## అభివృద్ధి సంక్షేమం
# రెండు కళ్ళుగా ముందుకు

-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22:** అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక జగిత్యాల జిల్లా సమావేశం జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మంత్రి అడ్లూరి అన్నారు. 99 రోజులపాటు పది అంశా లపై ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక గ్రామ, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు నివేదికలను తయారుచేసి దశలవారీగా ప్రజల సమ స్యలు పరిష్కరిస్తామని మంత్రి వివరిం చారు. ప్రభుత్వం ఎస్సీ బీసీ మైనార్టీ వర్గాల విద్యకు ప్రాధాన్యమిస్తుందని ఇందులో భాగంగా ప్రతి నియోజక వర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేయాలని నిర్ణయించి నట్లు మంత్రి తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి సంబంధించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు స్థలం కేటాయించామని మంత్రి తెలిపారు. జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుపై నడుస్తున్న వివాదంపై మంత్రి స్పందించారు. -2లో





## పట్టణ అభివృద్ధి, పరిశుభ్రతకు
# ప్రజల సహకారం అవసరం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22:** పట్టణ అభివృద్ధి, పరిశుభ్రతకు ప్రజ ల సహకారం అవసరమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ 42వ వార్డు లో రోటరీ పార్క్ పక్కన రూ.48 లక్షలతో నూత నంగా వేసిన బీటీ రో డ్డును శుక్రవా రం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీటీ రోడ్డు పక్కన ట్రైల్స్ చిన్న వర్షపు నీటి డ్రైన్ ను ఏర్పాటు చేస్తామని, దీంతో బీటీ రోడ్డు పాడవకుండా ఉంటుందన్నారు. వార్డు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పట్టణంలో పన్ను వసూలు, ప్రజలకు తాగు నీటి సరఫరా, పచ్చదనం పరిశుభ్రత, కరెంట్ వృథా లేకుండా, తడి పొడి చెత్త వేరుగా ఇచ్చేలా కృషి చేయాలన్నారు. ప్రజలు ప్లాస్టిక్ చెత్త రెండు కలిపి ఇవ్వడం వల్ల డంపింగ్ యార్డులు కూడా సరిపోవన్నారు. జగిత్యాల పట్టణ భావి తరాలకు ఉపయోగంగా అన్ని పార్టీల కౌన్సిలర్లను కలుపుకొని సలహాలు, సూచ నలు తీసుకొని ముఖ్య అజెండా రూపొం దించాలన్నారు. జగిత్యాల పట్టణ అభివృ ద్ధికి, పరిశుభ్రతకు అధికారులతో పాటు ప్రజల సహకారం అవసరమన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, టిపిసిసి సెక్రటరీ బండ శంకర్, కమిషనర్ సత్య ప్రణవ్ పాల్గొన్నారు.

## భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసేందుకు
# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు

- జిల్లాలో వేగంగా అభివృద్ధి పనులు
- మరమగ్గాల పరిశ్రమకు ఆర్డర్ల కేటాయింపు
- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి,సిరిసిల్ల, మే -22 :** అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జిల్లాస్థాయి సభ జిల్లా అధికార యంత్రాంగం శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితె తదితరులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని వినిపించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పనులపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద మార్చి 6వ తేదీ నుంచి వివిధ శాఖల -2లో

## పుష్కర స్నానమాచరించిన
# గవర్నర్ దంపతులు





**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 22 :** త్రివేణి సంగమంలో పుష్కర స్నానాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గురువారం దంపతులు రాత్రి సరస్వతి నవరత్న మాలా హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. ముక్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు దేవాదాయ శాఖ కమీషనర్ హనుమంతరావు, ఆలయ పూజారులు పరివట్టం, పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం తెలిపారు. గవర్నర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు గవర్నర్ దంపతులకు ఆశీర్వచనం అందించి, శ్వేత వస్త్రాలు, లడ్డు ప్రసాదం, చక్కెర పొంగలి మరియు అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. అనంతరం స్టాళ్లలో ఏర్పాటు చేసిన దసలి పట్టు వస్త్రాల స్టాలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి -2లో

## అంజన్న హుండీ ఆదాయం లెక్కింపు



**చురకలు విలేకరి, మల్యాల, మే 22 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం నిర్వహించినట్లు ఆలయ ఈవో ఎస్.అంజనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 34 రోజుల హుండీని లెక్కించగా, అందులో రూ.1కోటి 3లక్షల 64వేల 164 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరిహర్నాథ్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజమౌళి, ఉపప్రధాన అర్చక మారుతి ప్రసాద్, సూపరెండెంట్ చంద్రశేఖర్, ధర్మేందర్ , శ్రీనివాస్ టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్,ఏ ఎసై శ్రీనివాస్, మహిళ కానిస్టేబుళ్లు, హోమ్ గార్డ్ లు తిరుపతి, అన్నమయ్య సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా సాంస్కృతిక సంబురాలు

**-అలరించిన నృత్యాలు, ఆటలు, పాటలు**

**-ప్రత్యేక ఆకర్షణగా పలువురి ప్రదర్శనలు**



**చురకలు ప్రతినిధి,సిరిసిల్ల,మే 22 :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణలో భాగంగా యువజన, క్రీడ, టూరిజం వారోత్సవాల సందర్భంగా సిరిసిల్ల కొత్త చెరువు బండ్ పార్క్ లో సాంస్కృతిక సంబురాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, యువతీ, యువకుల జానపద, ఆధ్యాత్మిక, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. ఆటలు, పాటలు, ప్రత్యేక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యువజన, క్రీడ, టూరిజం వారోత్సవాలు ఈ నెల 23 వ తేదీ వరకు నిర్వహించనున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఎస్పీ నాగేంద్రచారి, సీపీఓ శ్రీనివాసాచారి, యువజన, క్రీడల శాఖ అధికారి రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం

# రెండు కళ్ళుగా ముందుకు

**మొదటి పేజీ తరువాయి..** కేంద్రీయ విద్యాలయానికి అవసరమైతే మరో మూడు ఎకరాల స్థలం కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది అధిక మొత్తంలో వరి, మొక్కజొన్న దిగుబడులు వచ్చాయని ఇప్పటి వరకు జగిత్యాల జిల్లాలో 35 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామని 2.60 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల, ధర్మపురి మున్సిపల్ చైర్మన్లు సమీండ్ల వాణి శ్రీనివాస్, వేముల నాగలక్ష్మి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసేందుకు...

**మొదటి పేజీ తరువాయి...**ఆద్వర్యంలో చేపట్టిన పనులు, పురోగతి, అవగాహన సదస్సులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, ఎంపీడీఓ లకు కంప్యూటర్లు, ప్రింటర్లు అందజేశారు. చేనేత జౌళి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, మెప్మా, వ్యవసాయ, ఉద్యానవన, మహిళా సంఘాలు, మత్స్య శాఖ తదితర శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. వాటి సమాచారాన్ని సభకు వచ్చిన ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడం, చైతన్యపర్చడం, భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసే కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యులను చేసేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నదని తెలిపారు.

రాష్ట్రంలో 27 నెలలుగా ప్రజా పాలన సాగుతున్నదని, అన్ని వర్గాల ప్రజలకు సహాయం అందుతుందని తెలిపారు.

అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో కార్యక్రమాలు నిర్వహించామని, అభివృద్ధి పనుల్లో ప్రజలను భాగస్వామ్యులు చేసేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ నిలుస్తుందని వెల్లడించారు.

ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు తమిళనాడు లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు అవుతుందని, కేరళలో కూడా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మిగితా రాష్ట్రాలు కూడా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరవేస్తున్నాయని తెలిపారు. ఎస్సీల వర్గీకరణ, బీసిల జనగణన చేశామని పేర్కొన్నారు. త్వరలో అమలు చేయనున్న ఇందిరమ్మ భీమా పథకం దేశంలో, ప్రపంచంలో ఎక్కడా లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా ఇక్కడ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న వారి అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రైతు రుణ మాఫీ చేశామని, రైతు భరోసా అందిస్తున్నామని వెల్లడించారు.

మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు.

కార్మిక, ధార్మిక క్షేత్రం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనులు చేస్తున్నామని స్పష్టం చేశారు. సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు కోటి చీరల ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, గతంలో కూడా ఇచ్చామని దీంతో కార్మికులకు 6 నుంచి 7 నెలల పాటు ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. మొదటి సారి చీరల ఆర్డర్ నీలి రంగు ఇచ్చామని, ఇప్పుడు ఆకు పచ్చ రంగు ఇచ్చామని తెలిపారు. వస్త్ర పరిశ్రమకు బకాయిలు చెల్లించామని గుర్తు చేశారు. రాష్ట్రం మొత్తం పంపిణి చేసే చీరలు ఇక్కడి సిద్ధం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరలు మొదట స్వశక్తి సంఘాలకు ఇచ్చామని, ఇప్పుడు అందరికి ఇస్తున్నామని వెల్లడించారు. 37 వేల మంది మహిళలకు చీరలు సిరిసిల్లలో ఇస్తామని తెలిపారు.

వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు రూ.150 కోట్లతో కొనసాగుతున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శంకు స్థాపన చేశారని గుర్తు చేశారు. మరో వెయ్యి ఏండ్ల పాటు ఆలయం ఉండేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అందుకున్నాయని, దేశానికి రోల్ మోడల్ ఈ పథకమని పేర్కొన్నారు. సొంత ఇంటి కల నిజం చేసేందుకు రూ.5 లక్షలు ఇస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు సొంత ఇల్లు కల నిజం చేయడంతో పాటు ఎందరికో ఉపాధి మార్గం దొరుకుతుందని తెలిపారు. త్వరలో రెండో దశలో అర్హులకు ఇస్తామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు అయిందని, రూ.200 కోట్లతో 20 ఎకరాల్లో నిర్మిస్తున్నామని వెల్లడించారు. నాణ్యమైన భోజనం, విద్య అందిస్తామని తెలిపారు.

కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచామని, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గానికి ఒకటి వస్తాయని, ఒక్కో స్కూల్ లో 1500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 36 వేల బెడ్స్ ఆసుపత్రుల్లో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. లో వోల్టేజి పరిష్కారానికి సబ్ స్టేషన్ల ప్రారంభించామని, నూతన వాటి నిర్మాణానికి శంకు స్థాపన చేశామని పేర్కొన్నారు. రైతులు నిర్ణీత డబ్బులు చెల్లిస్తే రైతులకు విద్యుత్ కనెక్షన్, స్తంభాలు ఇస్తారని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల వద్ద ఉన్న లూస్ వైర్లు, స్థంభాలు తొలగిస్తారని తెలిపారు. జిల్లా అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మొత్తం 99 రోజుల కార్యాచరణ కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. మొదటగా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలు పెట్టామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పూర్తిలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.

వేములవాడ రాజన్న గుడి విస్తరణ, అభివృద్ధి పనులు, ప్రధాన రోడ్డు విస్తరణ, బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లాలోని అందరి సహకారంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. రానున్న అన్ని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అల్పాహారం పథకం, కుటుంబ జీవిత బీమా, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం పథకం, దివ్యాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి, సేంద్రియ వ్యవసాయం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నదని తెలిపారు.

ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద పోలీస్ శాఖ ఆద్వర్యంలో రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించామని తెలిపారు, దీంతో రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గాయని వివరించారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించామని గుర్తు చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్, హెవీ స్పీడ్ తో వెళ్ళడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి.. చికిత్స, కౌన్సెలింగ్ ఇస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వేసవిలో పిల్లలపై తల్లితండ్రులు దృష్టి సారించాలని సూచించారు. సైబర్ క్రైమ్ జరిగినప్పుడు వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు పుల్కం రాజు, జిందం కళ, వైస్ చైర్మన్లు నరాల శేఖర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూప, రాజు, సబేరా బేగం, విజయ, ఆత్మ వేములవాడ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ నాగేంద్రచారి, సీపీఓ శ్రీనివాసాచారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ నిఘా పటిష్టం

మొదటి పేజీ తరువాయి....ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి పెట్రోలింగ్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. సమయానుకూలంగా స్పందిస్తూ నేరాలకు ముందుగానే అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలను నియంత్రించేందుకు రాత్రి నిఘాను మరింత పటిష్టం చేశామని పేర్కొన్నారు.జిల్లాలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పుష్కర స్నానమాచరించిన...

**మొదటి పేజీ తరువాయి...**దుద్దిళ్ల శ్రీధర్ బాబు టస్సార్ పట్టు వస్త్రాలు తయారీ విధానం గవర్నర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయని, సరస్వతి ఘాట్ వద్ద జరుగుతున్న కాశీ పండితుల నవరత్న మాలా హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మికతకు అద్దం పడుతున్నా యని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భక్తులు పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించి, అమ్మ కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

**సందడిగా మారిన త్రివేణి సంగమం...**

కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా శుక్రవారం ఉదయం సరస్వతి ఘాట్ కు భక్తులు భారీగా తరలివచ్చి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. పవిత్రమైన త్రివేణి సంగమంలో భక్తులు సైకత లింగాలను తయారు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. పుష్కర ఘాట్ల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తుల సందడితో కళకళలాడుతోంది. పుష్కర స్నానం అనంతరం ముక్తేశ్వర కాళశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకుని తన్మయత్వం పొందుతున్నారు. జిల్లా యంత్రాంగం పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల చర్యలు చేపడుతున్నారు.

# పీఎం శ్రీ ద్వారా పాఠశాలల్లో సమ్మర్ జోష్

**-ధ్యానము క్రీడలు తదితర అంశాలపై కొనసాగుతున్న శిబిరం**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (22) :** వేసవి కాలం సెలవుల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆట పాటలతోకూడిన విజ్ఞానాన్ని అందించేందుకు తెలంగాణ రాష్ట్ర విధ్యాశాఖ అదేశలమేరకు స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు సిద్దమయ్యారు.ఎంపిక చేసిన పీఎంశ్రీ హైస్కూల్ లో మే 11 నుంచి 25 వరకు సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేశారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు 60మంది విధ్యర్థులతో సమ్మర్ క్యాంప్ విజయవంతంగా జరుగుతుంది. విద్యార్థులకు శిబిరంలో క్రీడలు జనరల్ నాలెడ్జి తో పాటు తదితర అంశాలపై అవగాహన స్నాక్స్ అందిచటం తోపాటు వేసవి శిబిరాన్ని సక్రమంగా నిర్వహించాలని,ఈ వేసవి క్రీడాశిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు.జగిత్యాలలో 15పాఠశాలల్లో వేసవి క్రీడాశిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు.ప్రతి పాఠశాలకు 50 వేల రూపాయల చొప్పున బడ్జెట్ కేటాయించారు.

**అన్ని స్కూళ్ల విద్యార్థులకు ప్రవేశం...**

ఈ సమ్మర్ క్యాంపులు కేవలం పీఎంశ్రీ స్కూళ్ల విద్యార్థులకే పరిమితం చేయకుండా పొరుగున ఉన్న ఇతర సర్కారు బడుల విద్యార్థులు పాల్గొనేలా అవకాశం కల్పించారు.ప్రతి క్యాంపును సెక్టోరల్ ఆఫీసర్లు,మండల విధ్యధికారి ప్రతిరోజు పర్యవేక్షించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా,ఆహ్లాద కరమైన వాతావరణంలో శిక్షణ ఇచ్చేలా జాగ్రత్తలు తీసుకోంటున్నారు.

**క్రీడలు ఇవే..**

15 రోజులపాటు పీఎంశ్రీ పాఠశాలల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వ హిస్తున్న ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో ముఖ్యంగా ఖోఖో,కబడ్డీ,వాలీబాల్,అథ్లెటిక్స్, హాకీ, ఇండోర్ గేమ్స్,రెజ్లింగ్,బాక్సింగ్ పుట్బాల్ ,బేస్బాల్ క్రీడాంశాల్లో శిక్షణ అందించేందుకు ఆయా పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మైదానాల్లో ఏర్పాట్లు చేశారు. వీటితో పాటు విద్యార్థులకు ఉపయోగపడేలా సృజనాత్మక కళలు,ఇతర కృత్యాలను కూడా తప్పకుండా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.

**విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు.**

**బండారి మధు మండల విద్యాధికారి ఇబ్రహీంపట్నం**

ఈ వేసవిలో మొదటిసారిగా పీ ఎంశ్రీ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్వహించింది. వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలను ప్రభుత్వ పాఠశా లల్లోని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు.పేరుకు పీఎంశ్రీ అని పేర్కొన్న ప్పటికీ జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కూడా పాల్గొన్నారు.గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న ఈ శిబిరాల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడలు ప్రభుత్వం అందిస్తున్న వసతులను వినియోగించుకుంటున్నారు.



# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

**-కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలి**
**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లాఅదనపు కలెక్టర్ బి.ఎస్. లత అన్నారు.శుక్రవారం పెగడపల్లి మండల కేంద్రం,పెగడపల్లి మండలం లోని బతికపల్లి ఆరవెల్లి గ్రామల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగినసంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం,నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్వో జితేందర్ రెడ్డి, తహసీల్దార్, డిటి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 22 :**
కొడిమ్యాల మండల కేంద్రంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను శుక్రవారం అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరి స్వామి మాట్లాడుతూ అసలు పేరు భాగయ్య భాగ్య రెడ్డి వర్మగా మార్చుకున్నారని, 1888 మే 22న హైదరాబాదులో ఓ దళిత కుటుంబంలో జన్మించినారని తెలిపారు. దళిత జాతి ఆత్మగౌరవం, అంటరానితనం నిర్మూలనకు, బాల్యవివాహాలు జోగిని వ్యవస్థ రద్దుకు అనేక ఉద్యమాలు చేశాన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన చేసిన సేవలను గుర్తించి హైదరాబాదులో పెద్ద విగ్రహం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఆయన జయంతి వేడుకలు నిర్వహించాలని కోరుతూ తెలుగు నాట దళిత జాతి ఆత్మ గౌరవ పథకాన్ని రెపరెపలాడించిన భాగ్యరెడ్డి వర్మ బాటలో నేటి తరం నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పర్వ పెల్లి ప్రసాద్, రామకృష్ణ పురం సర్పంచ్ నేరెళ్ల మహేష్, తిరుమలపురం సర్పంచ్ అంజయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి కోలాపురం రమేష్, మహంకాళి గంగ రాజం, కొత్తూరి అంజన్ కుమార్, గద్దమీది గంగయ్య, రామంచ లక్ష్మణ్, దుబ్బాక చందు, కొత్తూరి శంకర్, పెంట రవి, అశోక్, రామయ్య, పర్వ పెల్లి రవి, కొత్తూరి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసుకోవాలి

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు వనజ**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (22) :** ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు వనజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సాదరణ పరిక్షలు చేసి మందులు అందించారు.అనంతరం మాట్లాడుతు ఆరోగ్యకేంద్రంలో అందుతున్న సేవల గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేసుకోవాలని, అన్నిరకాల వసతులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయని, సాధారణ కాన్పు వల్ల కలిగే లాభాలు తల్లిపాల ప్రాముఖ్యత ,వ్యాధి నిరోధక టీకాలు తదితర విషయాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ విజయభాస్కర్,హెచ్ వి సుశీల,లాబ్ టెక్నీషియన్ నరేష్, రాజేందర్,ఏఎన్ఎం లు రామగిరి సుప్రియ,పులి సుజాత, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బతోభవన నిర్మాణ కార్మికుడి మృతి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్ కొత్తూరు గ్రామంలో ఆంధ్ర శ్రీనివాసులు (42) భవన నిర్మణ వడా దెబ్బతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఆంధ్ర శ్రీనివాసులు పని నిమిత్తం వర్షకొండ గ్రామానికి వెళ్లి పనికి వెళ్ళి ముగించుకొని వచ్చి అస్వస్థతకు గురయ్యాడు. ప్రభుత్వా అసుపత్రికి తరలించిన పలితం లేదు వడదెబ్బతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## హత్యాయత్నానికి పాల్పడిన నిందితుని అరెస్టు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నానికి పాల్పడిన ఇందూరి రాజమౌళి అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణంలోని శ్రీరామ గోల్డ్ జువెల్లరీ షాప్ నడిపిస్తున్న ఎర్రోజు సాయికిరణ్ వద్ద పని చేస్తున్న నిందితుడు ఇందూరి రాజమౌళి ఇటీవలే సాయికిరణ్ వద్ద డబ్బులు తీసుకోగా, గురువారం డబ్బుల విషయంలో గొడవ జరిగింది. ఈ సమయంలో రాజమౌళి తన ద్విచక్రవాహనం నుండి పెట్రోల్ తీసి దారిపై పోసి నిప్పంటించడానికి ప్రయత్నించగా, సాయికిరణ్ అక్కడి నుండి తప్పించుకున్నట్లు తెలిపారు. సాయికిరణ్ ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ సుప్రియ కేసు నమోదు చేసి, శుక్రవారం నిందితుడైన రాజమౌళిని ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 22 :** ధర్మపురి పట్టణంలోని 8వ వార్డులో అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో నూతన డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన రవాణా, పారిశుద్ధ్య సదుపాయాలు అందించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు. వార్డు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్, వైస్ ఛైర్మన్ ఇందారపు రామన్న, 8వ వార్డు కౌన్సిలర్ జంజిరికాని సువర్ణ, చిపిరిశెట్టి రాజేష్, ఒజ్జల లక్ష్మణ్, సంగి ఆనంద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించాలి

## -జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్






**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** బాధిత మహిళలు, చిన్నారులకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించాలని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణ కేంద్రంలోని భరోసా సెంటర్ను అదనపు ఎస్పీ చేతన్ నితిన్ సందర్శించారు. ఈ సందర్భంగా లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ ద్వారా అందిస్తున్న న్యాయ సలహాలు, సైకాలజికల్ కౌన్సెలింగ్, వైద్య సేవలు తదితర అంశాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళల వేధింపులపై నమోదవుతున్న కేసులు, బాధితులకు అందిస్తున్న సేవలు, కేంద్రంలోని వాతావరణం, సదుపాయాలను పరిశీలించారు. అనంతరం అదనపు ఎస్పీ చేతన్ నితిన్ మాట్లాడుతూ మహిళల రక్షణకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, చిన్నారులపై వేధింపులు, లైంగిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సహాయం, న్యాయ పరిరక్షణ, మానసిక ధైర్యం కల్పించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా పోక్సో, అత్యాచార కేసులు నమోదైన వెంటనే బాధితులను భరోసా సెంటర్కు తీసుకువచ్చి, చట్టపరంగా అందించాల్సిన సూచనలు, సేవలు తక్షణమే అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. భరోసా సెంటర్ సేవల పై విద్యార్థులు, మహిళల్లో మరింత అవగాహన పెంచేందుకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని భరోసా సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ సుప్రియ, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు ధాన్యం కొనుగోళ్లు చేయాలి

## -మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** రైతులకు ఇబ్బందులు ధాన్యం కొనుగోళ్లు చేయాలని, రైతులు పంట పండించడానికి నాలుగు నెలలు పడితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ధాన్యాన్ని అమ్ముకోవడానికి రెండు నెలలు పడుతుందని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఎద్దేవా చేశారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం గుల్ల పేట, సారంగాపూర్ మండలం ఆర్పల్లి గ్రామంలో వరిధాన్య కొనుగోలు సెంటర్లను రైతులు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి నాలుగు నెలల్లో పంట పండిస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిని అమ్ముకోవడానికి రెండు నెలలు పడుతుందన్నారు.కొనుగోలు సెంటర్లలో గన్నీ బ్యాగుల కొరత, లారీ రవాణా ఇబ్బంది ఉందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా కొనుగోలు చేయాలన్నారు. మాజీ సీఎం కేసిఆర్ హయాంలో ఇప్పటివరకు కొనుగోలు పూర్తి అయ్యావని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సగం వరకు కూడా కొనుగోలు చేయలేదన్నారు. బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ రైతును రాజు చేయాలని ధ్యేయంగా రైతుబంధు, రైతు బీమా, 24 గంటల నాణ్యమైన కరెంట్ వంటి పథకాలు అమలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గాలి మాటలతో కాలయాపన చేస్తుందన్నారు. రైతులను ఇబ్బంది పాలు చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వనికి త్వరలోనే రైతులు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆనంద్ రావు, సాగి సత్యం రావు, తిరుపతి, ఎండబెట్ల ప్రసాద్, రవీందర్ రావు, రాజన్న, బోగ గంగారం, రవీందర్ రెడ్డి, తోట మహేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 22 :** సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని,మార్కెట్లో డిమాండ్లో ఉన్న సన్న రకం వారి సాగు చేయాలని పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా.వై.స్వాతి అన్నారు. రైతు ముంగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా రైతు వేదికలో రైతులకు పలు పద్ధతులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్లో ఉన్న వరి రకాల సాగు పై, తక్కువ యూరియా వాడకం, పంటల మార్పిడి,ప్రకృతి వ్యవసాయం, నిర్దేశించిన పురుగు,తెగుళ్లు, కలుపు మందుల వాడకంలో,సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించలని సూచించారు. పచ్చిరొట్ట పంటల సాగు,నేల ఆరోగ్యం,వంటి వివిధ అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి యం రాజకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎవరు కూడా వరి పంట కోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నలని, రానున్న వర్షాకాలంలో మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్నరకాల ను సాగు చేయాలని, యూరియా మోతాదుకు మించి వాడరాదు అని, పురుగు తెగుళ్ల మందుల వి నియోగం తగ్గించి సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి కే నవ్య క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం




**చురకలు విలేకరి, ధర్మపురి, మే 22 :** ధర్మపురి పట్టణంలోని ప్రయాణ ప్రాంగణం వద్ద వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా ప్రజలకు అవసరమైన సమయంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ సంగనబట్ల దినేష్, వైస్ చైర్మెన్ ఇందారపు రామన్న, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబెర్ రఫిక్, దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జహంగిర్, సభ్యులు అన్వర్, షబ్బు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విజయవాడలో పర్యటించిన ఎన్ఆరై అడ్వయిజరీ కమిటి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** గల్ఫ్ ఎన్ఆర్ఐ గల్ఫ్ బోర్డుతో కూడిన పాలసీ రూపకల్పన కొరకు తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యుల బృందం విజయవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా వారికి విమానాశ్రయంలో ఏపీ ప్రభుత్వ ప్రోటోకాల్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరుకున్న బృందంలో వేములవాడ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి, ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ బి.వినోద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మంద భీమ్ రెడ్డి, గల్ఫ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు వివిధ గల్ఫ్ దేశాల్లో ఉన్న 15 లక్షల గల్ఫ్ కార్మికుల తరుపున మరియు యూఏఈ ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ తరపున అధ్యక్షుడు బత్తిని రాజా గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# గ్యాస్ లీకేజ్తో అగ్ని ప్రమాదం



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 22 :** జగిత్యాల పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలో కాంపెల్లి శంకర్ ఇంట్లో వంట గదిలోని గ్యాస్ సిలిండర్ లీకేజ్ తో శుక్రవారం అగ్ని ప్రమాదం సంభవించింది.వంట గదిలో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు సిలిండర్లోలోని గ్యాస్ లీక్ అయ్యి మంటలు చెలరేగాయి. సకాలంలో మంటలు అర్పడంతో భారీ ప్రమాదం తప్పింది.ఆ సమయంలో గ్యాస్ సిలిండర్ పేలి ఉంటే ఆస్థి నష్టం ఎక్కువగా ఉండేదని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. సుమారు లక్షకు పైగా ఆస్తి నష్టం వాటిల్లిందని తెలుస్తోంది.

# బ్యాంకు వినియోగదారులకు కరెంటు కష్టాలు



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 22 :** ధర్మపురి పట్టణంలోని యూనియన్ బ్యాంకులో జనరేటర్ లేకపోవడంతో శుక్రవారం వినియోగదారులు కష్టాలు పడ్డారు. అనేక దఫాలుగా విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధర్మపురి పట్టణంలో విద్యుత్ లైన్ల నూతన బిగింపులతో పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో యూనియన్ బ్యాంక్ వినియోగదారులు కష్టాలు పడ్డారు. వారి నగదు చెల్లింపులు, నగదు విత్ డ్రా కోసం సుమారు గంటల తరబడి ఉక్కపోతలో బ్యాంకులో కూర్చుని ఎదురు చూశారు. సెంట్రల్ బ్యాంకులో జనరేటర్ లేకపోవడంతో బ్యాంకు ఖాతాదారులు అసహనం వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారులను జనరేటర్ లేదా అని ప్రశ్నించగా తమ బ్యాంకుకు ఇన్వర్టర్ సౌకర్యమే ఉంటుందని జనరేటర్ బిగించే అవకాశం లేదని అధికారులు తెలిపారు. ఏది ఏమైనా పెద్ద మొత్తంలో నగదు బదిలాయింపులు జరిగే ఈ బ్యాంకులో కరెంటు కోత సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు లేకపోవడంతో బ్యాంకులో డబ్బు భద్రమేనా అని ఖాతాదారులు చర్చించుకుంటున్నారు. కరెంటు పోయిన సమయంలో దోపిడీకి జరిగితే తమ డబ్బుకు భద్రత ఉంటుందా అన్ని సిసి కెమెరా లు ఉండి విద్యుత్ సరఫరా ఉన్న కూడా కరీంనగర్ లో నగల దొంగతనం జరిగిందని అలాంటిది విద్యుత్ లేకుంటే తమ డబ్బు భద్రమైనా అని ఆందోళన వ్యక్తం చేశారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**-ధాన్యం కాలిపోయిన సంఘటన బాధాకరం**
**-రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటుంది**
**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి,కమాన్‌పూర్,మే 22 :** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గాంధీనగర్‌లో నిన్న గురు వారం రోజున ప్రమాదవశాత్తు ధాన్యం మరియు కొంత పంట పొలం దగ్ధమైన సందర్భంగా నష్టపోయిన తోట రామకృష్ణ,తోట రాకేష్ రైతుల వరి ధాన్యం కుప్పలను మరియు ఘటన స్థలాన్ని పరిశీలించి తన వంతు బాధితులకు కొంత నగదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు సహాయాన్ని విజయరమణారావు అందించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ..పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గాంధీనగర్లో రైతు సోదరులైన తోట రాకేష్ గారి కొంత వరి ధాన్యం మరియు రామకృష్ణ రైతుది కొంత పంట పొలం దగ్గం అవడం బాధాకరం అని ఆ ఇద్దరి రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని వరి ధాన్యం కాలిపోయిన రైతు సోదరులు అధైర్య పడవద్దని నష్టపరిహారం సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం మరియు మేము తీసుకుంటు న్నామని గుర్తు చేశారు.గాంధీనగర్ లో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారికి తోడుగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు

**-యశోదా హాస్పిటల్స్ వైద్య నిపుణులు**




**చురకలు ప్రతినిధి,హనుమకొండ, మే 22 :**

క్యాన్సర్ వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ, 'ఎంఆర్ లినాక్' (MR Linac) సాంకేతికతలు సరికొత్త విప్లవాన్ని తీసుకువచ్చాయని హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్స్ నిపుణులు తెలిపారు. హన్మకొండలో శుక్రవారం రోజున హనుమకొండ ఏదో యశోద హాస్పిటల్ లో జరిగిన మీడియా సమావేశంలో సీనియర్ రేడియేషన్ ఆంకాలజీ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సునీత, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ఇ. రాజేష్ గౌడ్ ఈ అత్యాధునిక చికిత్సా విధానాల వివరాలను వెల్లడించారు. 8 ఎంఎం చిన్న రంధ్రాలతోనే సర్జరీ: పెద్ద కోతలు లేకుండా కేవలం 8 ఎంఎం రంధ్రాల ద్వారా 3D విజన్‌సాయంతో క్లిష్టమైన ఆపరేషన్లను అత్యంత ఖచ్చిత త్వంతో చేయవచ్చు.దీనివల్ల నొప్పి, రక్తనష్టం తగ్గిరోగులు 24గంటల్లోనే డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంటుంది. మహిళల,కిడ్నీ క్యాన్సర్లు,గర్భాశయ, అండాశయ క్యాన్సర్ సర్జరీలు సురక్షితం గా చేయవచ్చు.కిడ్నీ క్యాన్సర్‌లలో పూర్తికిడ్నీని తీసేయకుండా కేవలం ట్యూమర్‌ను మాత్రమే తొలగించే వీలుంది.పర్మనెంట్ కొలోస్టమీ అవసరం లేదు: పెద్దపేగు (కోలోరెక్టల్) క్యాన్సర్లలో 'స్మార్ట్ స్టాప్లర్' టెక్నాలజీ ద్వారా రోగుల కు శాశ్వతకృత్రిమ మలద్వారం (కొలోస్టమీ) అవసరం లేకుండా విజయ వంతంగా చికిత్స అందిస్తున్నారు.ఎం ఆర్ లినాక్ రేడియేషన్ ద్వారా దేశం లోనే తొలిసారిగా అందుబాటులోకి వచ్చిన ఈ టెక్నాలజీలో ఎమ్మారై స్కాన్, లీనియర్‌యాక్సిలేటర్ కలిసిపని చేస్తాయి .ఇది ఆరోగ్యకరమైన కణాలకు హాని చేయకుండా,కేవలం ట్యూమర్‌పైనే మిల్లీమీటర్ ఖచ్చితత్వంతో రేడియేషన్ ఇస్తుంది.సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.తక్కువ కాలంలోనే చికిత్సతో ప్రొస్టేట్, బ్రెయిన్, లంగ్ క్యాన్సర్లకు కొన్ని సందర్భాల్లో కేవలం 5రోజుల్లోనే చికిత్స పూర్తవు తుంది.ఈ అత్యాధునిక సాంకేతికతలు క్యాన్సర్ రోగులకు శారీరక,మానసిక, ఆర్థిక ఒత్తిడిని తగ్గిస్తున్నాయని వైద్యులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్స్ ప్రతినిధులు సాయి వెంకట, విజయ్ కుమార్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ఆర్. ఎస్ ప్రవీణ్ అత్యుత్సాహం తగ్గించుకోవాలి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 22 :** సమాజం లో ఉనికి కోసం ఉత్త మాటలు మాట్లాడవద్దని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు సూచించారు. బండి భగీరథ్ పై పోక్సో కేసు నమోదైన సందర్భంగా భాధితుల కంటే ఎక్కువగా స్పందిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యవహార శైలిపై శుక్రవారం నాటి మీడియాప్రకటనలో పేర్కొన్నారు.ఆర్ ఎస్ ప్రవీణ్ నిజంగా భాధితుల కోసం కాకుండా కేవలం తన రాజకీయ మైలేజీ కోసమే మాట్లాడుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.తెలంగాణలో ఎంతో మంది మైనర్ బాలికలు,మహిళలు అత్యాచారా నికి గురైనప్పుడు ఏమాత్రం స్పందించని ప్రవీణ్ ఇంతలా స్పందించడంలో కారణమేందని ప్రశ్నించారు.భగీరథ్ పై నమోదైన కేసు విషయంలో వాస్తవాలు వెళ్లడయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించిందని తెలినప్పటికీ,ఇష్టమొచ్చిన రీతిలో మాట్లా డటం సమంజసం కాదని అన్నారు. కోర్టులో ఉన్నటువంటి అంశాన్ని మీడియా ముందు మాట్లాడటమనేది సబ్ జ్యూడిస్ మ్యాటర్ అవుతుందని తెలిసి కూడా ఇలా ప్రవర్తించడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం కాదా అని ప్రశ్నించారు.భాధితులకు సంబందించిన ఆదారాలేమైనా ఉంటే సిట్ కు అప్పగించాలి కానీ ప్రతీరోజొక మీడియా సమావేశం నిర్వహించి, గోప్యంగా జరుగుతున్న విచారణను ప్రభావితం చేసేలా మాట్లాడటం కరెక్ట్ కాదని ప్రవీణ్ కు సూచించారు. వాస్తవాలను వెలికితీసే పోలీస్ వ్యవస్థ,న్యాయవ్యవస్థ ఉన్నప్పటికీ, సోషల్ మీడియా ద్వారా, ప్రెస్ మీట్ ల ద్వారా అవాస్తవాలను ప్రచారం చేయడం కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ నాయకులైన బండి సంజయ్ పై కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు.పోక్సో వంటి సున్నితమైన చట్టాన్ని రాజకీయ లాభాల కోసం వాడుకోవడమనే బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆలోచనలను న్యాయ వ్యవస్థ గమనిస్తుందని అన్నారు.కొడుకు తప్పు చేసినట్లుగా చూపించే కేసులో తండ్రిని ముద్దాయిగా చూపాలనుకోవడమనేది వ్యక్తిగత నేర భాధ్యత అనే రాజ్యాంగ సూత్రానికి విరుద్ధమని అన్నారు.విచారణ పూర్తి కాకముందే రాజకీయ తీర్పులివ్వడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. బహుజన రాజ్యాధికారమే లక్ష్యమని రాజకీయాల్లో ప్రవేశించి, దేవుళ్లను పూజించవద్దని,అగ్రవర్ణాలతో అంటకాగరాదని తప్పుడు ప్రచారాలు చేసి బడుగు బలహీన వర్గాలకు చెందిన దళితులను, బహుజనులను విడదీసే ప్రయత్నం చేసిన చరిత్ర ప్రవీణ్ కుమార్ దని విమర్శించారు.గతంలో బీఎస్పి లో ఉన్నప్పుడు కేసీఆర్ ను, కేటీఆర్ ను తిట్టి మళ్ళీ అదే పార్టీ లో బానిస బతుకుతున్న ప్రవీణ్ కు విశ్వసనీయత లేదని అన్నారు.భగీరథ్ కేసులో ప్రవీణ్ కుమార్ అత్యుత్సాహన్ని తగ్గించుకొని రాష్ట్రం లో జరుగుతున్న ఎన్నో అన్యాయాలపై స్పందించి భాదితులకు న్యాయం చేసే మేధావి గా ఉండాలే తప్ప,బీఆర్ఎస్ పార్టీ కి బానిస గా మారొద్దని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

## భూపాలపల్లి జిల్లా రైతులకు అండగా ఉంటాం

**-మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్**



**చురకలు విలేఖరి వీణవంక మే 22 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం చల్లగరిగ కు చెందినటువంటి రైతులు ఐకెపి సెంటర్లో వారిధన్యం కొనుగోలు చేయక ఇబ్బందులు పడుతూ మూడురోజుల నుండి జమ్మికుంటకు ధాన్యం అమ్మకానికి తీసుకువచ్చారని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్ ) స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి స్థానిక మిల్లర్లు తో మట్లాడుతామని హామీ ఇచ్చారు. అక్కడ ఉన్నటువంటి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ మీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్నివిధాలుగా అండగా ఉండాల్సిన మీరు మీ ప్రభుత్వం కనీసం ఐకెపి సెంటర్లు పరిశీలించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,ఇకనైనా మీరు మేల్కొని రైతులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 22 :** ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల ఆరోగ్యా న్ని దృష్టిలో ఉంచుకొని రేణికుంట గ్రామసర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండల ఎంపీడీఓ రాజీవ్ మాల్వోత్ర గారితో కలిసి మజ్జిగ ప్యాకెట్లు మరియు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ,మండే ఎండల్లో పని చేస్తున్న కార్మికులు శరీరంలో నీరసం,డీహైడ్రేషన్‌కు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . ప్రతిఒక్కరూ ఎక్కువగా నీరు తాగుతూ,ఓ.ఆర్.ఎస్ ద్రావణం వినియోగించాలని తెలిపారు.గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు అవసరమైన సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు తిమ్మాపూర్ మండల ఎంపీడీఓ రాజీవ్ మల్వోత్ర గారు ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు కొర్రి వంశీ బావండ్ల ప్రవీణ్, కనపర్తి చంద్రశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి ఆశకార్యకర్త ఎలుక శ్వేత కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేఖరి, ధర్మారం,మే 22 :** ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన సందినేని పవన్ తండ్రి సందినేని పెద్ది కొమురయ్య గారు గురువారం రాత్రి మృతిచెందగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన మంత్రి పెద్ది కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. పెద్ది కొమురయ్య కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని మంత్రి సూచించారు.

# వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి, మే 22 :** భూపాలపల్లి నియోజకవర్గంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం విక్రయించుకునే విధంగా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ),జిల్లా పౌరసరఫరాల అధికారి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరు,రైతులకు అందుతున్న సౌకర్యాలు,ధాన్యం తరలింపు,మిల్లులకు పంపిణీ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.రైతులు ధాన్యం అమ్మకాల విషయంలో ఎటువంటి ఆలస్యం ఎదుర్కోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని,కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు,హమాలీలు, రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే గారు అధికారులకు సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అప్రకటిత విద్యుత్ కోతల నుండి ప్రజలను కాపాడాలి

## -ఎన్పీడీసీఎల్ డిఈకి టిఆర్ఎస్ వినతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 22 :** వేసవికాలంతో జిల్లా ప్రజలు వేడికి ఇబ్బందులు ఎదుర్కొంటుండగా అప్రకటిత  విద్యుత్ కోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఎల్లారెడ్డిపేట మండలంలో అధిక విద్యుత్ కోతలు జరుగుతున్నాయని శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని టీజీ ఎన్పీడీసీఎల్ డిఈ అంజయ్యకు టిఆర్ఎస్ జిల్లా నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఎన్పీడీసీఎల్ డిఇ అంజయ్య తప్పకుండా అప్రకటిత కోతలు లేకుండా చూస్తామని, ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా చేసే బాధ్యత మాపై ఉందని ప్రజలకు సేవ చేయడానికి ముందుంటామని డిఈ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి జిల్లాలోని పలు మండలాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.రాత్రి వేళలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో కరెంటు తీసివేస్తుండడంతో చిన్నపిల్లలు,వృద్ధులు నిద్ర లేక ఆరు బయటనే గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.సమయపాలన లేకుండా విద్యుత్ కోతలు ఉండడంతో ప్రజలు బేజారవుతున్నారని,తెలంగాణ రక్షణసేనపార్టీ నుండి విద్యుత్ అధికారుల దృష్టికి,డిఈ అంజయ్యకు విద్యుత్ కోతలతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దృష్టికి తీసుకెళ్లగా అప్రకటిత  కోతలు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.టిఆర్ఎస్ అధినేత కవితక్క ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అధికారులను కలిసి విద్యుత్ సమస్యలపై వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మజీద్,వర్ధ సతీష్ కుమార్,కదిరే భాస్కర్ గౌడ్,సయ్యద్ జావిద్, ఆంజనేయులు, అశోక్, అంజన్న,దేవరాజు పాల్గొన్నారు.

# దళిత వర్గాల ఉన్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ

## -జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 22 :** శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, పలువురు అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు.దళిత బాలికల కోసం నాటి నిజాం కాలంలోనే 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించారని గుర్తు చేశారు.కుల వివక్షత నిర్మూలన, మూఢ నమ్మకాలపై చైతన్యం, దేవదాసీ వ్యవస్థ నిర్మూలన,మద్యపాన నిషేధం,బాలిక విద్యా,అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు.ఆది హిందూ సోషల్ లీగ్ సంస్థను ఏర్పరిచి జాతుల మధ్య అంతరాలు తొలగించారని తెలిపారు. భాగ్యరెడ్డివర్మ ఆశయ సాధనకు అందరూ కృషిచేయాలని పిలుపు నిచ్చారు.నేటి యువత భాగ్యరెడ్డి వర్మను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు.సమాజంలో విశిష్ట మార్పులకు కృషిచేసిన మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గొప్ప వ్యక్తుల విశేషాలను నేటి తరాలకు అందించిన వారమవుతామని తెలిపారు.ఈ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్,బిసి,ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ,మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం,ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దొరికిన సెల్ ఫోన్ అప్పగింత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 22 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో దొరికిన సెల్ ఫోను బాధితునికి అప్పగించారు.కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన గట్ల వెంకటేష్ కు రోడ్డుపైన సెల్ ఫోన్ దొరకడంతో దాన్ని కమాన్‌పూర్ రెండో వార్డ్ సభ్యుడు గుంజపడుగు నవీన్‌కు అప్పగించారు .దీంతో ఆ ఫోన్ పోగొట్టుకున్న బాధితుని వివరాలు తెలుసు కోగా సిద్ధిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల శాలపల్లి చెందిన తాడికొండ ప్రశాంతి చెందినదిగా గుర్తించారు.దీంతోఆయా సెల్ ఫోన్‌ను బాధితులకి అప్పగించారు.దొరికిన ఫోను అప్పగించిన గట్ల వెంకటేశును పలువురు అభినందించారు.

# ఈతకు వెళ్ళి నీటిలో మునిగి ఇద్దరి యువకుల దుర్మరణం





**చురకలు ప్రతినిధి సిరిసిల్ల మే 22 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇద్దరు పిల్లలు ఈతకు వెళ్లి నీటిలో మునిగి మృతి చెందిన ఘటన తీవ్ర విషాదం మిగిల్చింది. వేసవి సెలవులు ఉండటంతో ఇంటర్ చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఈత కొట్టేందుకు మిడ్ మానేరులోకి వెళ్లారు.స్నానం చేయడానికి నీటిలోకి దిగిన ఇద్దరు  ఈత రాక నీటిలో మునిగి ఊపిరి ఆగి మృతి చెందారు.మృతులు సిరిసిల్ల పట్టణం శాంతినగర్‌కు చెందిన హరిచరణ్ గౌడ్(18),చిర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన మణికంఠ (17)గా గుర్తించారు.విద్యార్థుల మృతి సంఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇద్దరి మృతదేహాలను బయటకు తీయించి మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు పూర్తి చేయాలి

## -వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల,మే  22 :** కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు.కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూసేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు  జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పరిశ్రమల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం హాజరయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు రాజేందర్ రెడ్డి, కె.ఎస్.బి. కుమారి, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, జిల్లా ఖజానా శాఖ అధికారి నవీన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

## -హుజురాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ ఆర్ సుహాసిని

## -హుజురాబాద్లో భాగ్యరెడ్డి వర్మ జయంతి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 21 :** బడుగు బలహీనవర్గాల జనోద్దరణకు కృషిచేసిన గొప్ప మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని అన్నారు.భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి చైర్పర్సన్ తో పాటు కౌన్సిలర్లు అధికారులు సిబ్బంది నివాళులర్పించారు. సందర్భంగా చైర్పర్సన్ ఆర్ సుహాసిని మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే ఆయన దళిత వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చారని, నిజాం సంస్థానంలో 28 పాఠశాలలను దళిత విద్యార్థుల కోసం నెలకొల్పారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ జోగిని దేవదాసి వ్యవస్థలకు వ్యతిరేకంగా ఉద్యమించారని బాల్య వివాహాల నిర్మూలన కృషి చేశారని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బి.కిషన్, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ ప్రతాప రాజు, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు ఆచారాలు మనం కాపాడుకోవాలని, ఇతర మాతాలను గౌరవిస్తూ మన సంస్కృతి సంప్రదాయాలు ఆచరించాలన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని, అన్ని వర్గాల అభ్యున్నతికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, సర్పంచ్ జమున రాజేందర్, ఉప సర్పంచ్ గంగయ్య, పిఏసిఎస్ చైర్మన్ సందీప్ రావు, మాజీ ఏఎంసి చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం సమ్మిండ్ల శ్రీనివాస్, నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్, తిరుపతి, కృష్ణ, మాజీ-ఎంపిటిసి దామోదర్ రెడ్డి, అంజన్న, బోనగిరి నారాయణ, అంకం సతీష్,సునీల్,అంజి రెడ్డి,వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు అండగా ఉంటా

**-మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి**



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 22 :** ముదిరాజ్ సోదరులకు ఏ విధమైన సమస్య ఉత్పన్నమైన తాను తోడుంటా అండగా ఉంటానని మాజీ మంత్రి బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి పట్నాలు బోనాల పండుగలో మాజీ మంత్రి, బి ఆర్ ఎడ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాయ కష్టానికి ప్రతీక ముదిరాజ్ సోదరులు అని తెలిపారు. పెద్దమ్మ తల్లి ఆశీర్వచనలతో వారు చేసే కష్టం ఆర్థికంగా వాళ్లకు చెందాలని,కష్టాలు ఎదురుకాకుండా చూడాలి పెద్దమ్మ తల్లి దీవెనలు ఎప్పటికి ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.పెద్దమ్మ తల్లి బోనాలు అడబిడ్డలు చేపట్టడం పెద్దమ్మ తల్లి ఆశీర్వచనం యావత్ ముదిరాజ్ కులస్తులకు కాకుండా యావత్ సమాజానికి అందింపచేసే విధంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజ్ కులస్తులు వారి ప్రధాన వృత్తి చేపల వృత్తి గ్రామాలలో చెరువులు కుంటలపై ఆధిపత్యం మత్స్య పారిశ్రామిక సంఘాలకు ఉంటుందని తెలిపారు.పండ్లు ఫలాలు కాయగూరలు విక్రయిస్తూ ముదిరాజ్ ఆడబిడ్డలు సోదరులు కాయ కష్టం చేస్తారన్నారు. ప్రభుత్వ పరంగా ముదిరాజ్ కులస్తులను ఆదుకోవడానికి ఆర్థికంగా సహాయం చేయడం ప్రధానం ప్రభుత్వాలు ఆలోచనకే పరిమితం అవుతున్నాయే తప్ప కార్యరూపంలో లేదన్నారు. చేప నారు సమయానికి అనుగుణంగా జూలై ఆగస్టులో పోస్తే వృద్ధి చెంది ఫలితం కనిపిస్తుందన్నారు. మత్స్య కార్మికులు వారికి వారే చేపనారు కోసుకుంటున్నారన్నారు.జగిత్యాల జిల్లాలో 750 చెరువులు,కుంటలు ఉంటే ప్రభుత్వ పరంగా కేవలం 250చేపనారు పోశారన్నారు.చేపనారు ప్రభుత్వపరంగా పోసి మధ్య దళారులకు లాభం చేకూర్చే కంటే చెరువు విస్తీర్ణతను పరిగనలోకి తీసుకొని మత్స్య పారిశ్రామిక సంఘాలకు ప్రత్యక్షంగా అందించినట్ట యితే వారి సమయానికి అనుగుణంగా చేప నారు కొనుక్కొని చేపల వృద్ధి చేసుకొనే అవకాశం ఉంటుందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.గతంలో ప్రభుత్వానికి సూచనలు చేశామని,ఈ ప్రభుత్వానికి కూడా సూచన చేశామని,భవిష్యత్తులో రాబోయే సంవత్సరమైనా కానీ చేపనారుకు సంబంధించి చేప విస్తీర్ణతను పరిగణనలోకి తీసుకొని సహకార సంఘానికి అందించినట్లయితే వారు సమయ అనుగుణంగా నారు కొనుగోలు చేసుకుంటారన్నారు. ముదిరాజ్ అంటే వారియర్స్ గతంలో రాజ్యలేనటువంటి రాజులు ఎవరైనా కానీ సైనికులుగా పోరాటం చేసింది ముదిరాజ్ సోదరులని వెల్లడించారు. ధైర్య సాహసాలు కలిగిన కులస్తులు ముదిరాజ్ సోదరులు మాట అంటే మాట మీద నిలబడే వారు ముదిరాజ్ సోదరులు అని తెలిపారు. రైతులు గ్రామాలలో ఎంత ఇబ్బంది ధాన్యం అమ్ముకోవడానికి ఎంత సమస్య ఉత్పన్నం అవుతుందో తెలియనిది కాదని, ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాన్ని లక్ష్యంగా తీసుకొని గ్రామీణ ప్రాంతంలో ఉండేటువంటి రైతు కుటుంబాల సంక్షేమానికి పాటుపడాలన్నారు. హబ్సిపూర్ ముదిరాజ్ సోదరులు పెద్దమ్మ తల్లి దీవెనలు అందింపచేయాలని, తనను ఆహ్వానించడం పెద్దమ్మ తల్లి దీవెనలు పొందే విధంగా కల్పింపచేసినందుకు హబ్సిపూర్ ముదిరాజ్ సోదరులకు అందరికీ కూడా జీవన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టా భూమిలోకి మురికి నీరు రాకుండా

# చూడాలని కోరుతున్న భూ యజమానులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 22 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పలు ఇళ్లలోని మురికి నీరు తమ పట్టా భూమిలోకి మళ్లించారని గ్రామానిక చెందిన భట్రాజు కులానికి చెందిన చక్రహరి అనసూయమ్మ ఆరోపించారు .గత అనేక ఏళ్లుగా గ్రామ పంచాయతీ పాలక వర్గాలకు తమ పట్టా భూమిలోకి మురికి కాలువ ద్వారా మురికి నీరు ప్రవహిస్తుందని,అట్టి మురికి నీరు రాకుండా ప్రత్యేకంగా మురికి కాలువ నిర్మించాలని కోరినా పట్టించుకోలేదని తద్వారా నా పట్టా భూమిలోకి పలు ఇళ్లలోని మురికి నీరుపంట పొలంలోకి చేరుతుందని ఆమె వాపోయారు. మురికి కాలువ మూలంగా నా పట్టా భూమిలో వెడల్పాటి మురికి కాలువ ఏర్పడిందన్నారు.మురికి కాలువ ,మురికి నీటి మూలంగా తమ పంట భూమికి నష్టం వాటిల్లుతుందని తన వ్యవసాయ భూమిలోనుండి ప్రవహిస్తున్న మురికి కాలువను తొలగించాలని పంచాయతీ అధికారులను అనసూయమ్మ కోరుతుంది.తాను గ్రామంలో ఒంటరిగా ఉంటున్నానని,తన భర్త మాధవ రాజు అనేక ఏళ్ల క్రితం మరణించాడని, కుమారుడు శ్రీదర్ రాజు కూడా మరణించి ఊరిలో ఒంటరిగా ఉంటూ వ్యవసాయ భూమినీ కౌలు కు ఇచ్చి దాని ద్వారా వచ్చే డబ్బులతో బ్రతుకుతున్నానని తెలిపింది.తన ముగ్గురు పిల్లలలో ఒకగానొక్క కుమారుడు మృతి చెందగా ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు చేయగా వారు హైద్రాబాద్,కరీంనగర్లో ఉంటున్నారని తెలిపింది.వేసవి సెలవులు కావడంతో తన వద్దకు వచ్చిన ఇద్దరు కూతురులు మనుమడు,మనుమరాలు ,అల్లుడు తనను చూడటానికి వచ్చారని ,అందరం కలిసి తమ పంటపొలం చూడటానికి వెళ్లగా తన పొలంలో నుండి గ్రామంలోనీ మురికి నీరు పెద్ద మురికి కాలువగా ఏర్పడి భారీగా ప్రవహించ డం గుర్తించినట్లు దీంతో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు.తమ పొలంలోకి మురికి నీటి కాలువ ద్వారా మురికి నీరు చేరడమే కాకుండా



తలలకు తగిలే విధంగా విద్యుత్తు వైరులు ఉన్నాయని,తమ పంట పొలంలోని లూజు విద్యుత్ తీగలను కర్రను ఏర్పాటుచేసినట్లు అనసూయమ్మ తెలిపారు.ప్రమాదంగా ఉన్న విద్యుత్ తీగలను సరి చేయాలని,మురికి నీరు తమ పొలంలోకి రాకుండా చూడాలని భూ యజమానులు అనసూయమ్మ,ఆమె కూతుళ్లు శ్రీదేవి,శ్రీలతలు పంచాయతీ, విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.

## జిల్ హజ్ నెల శుభాలు



ఇస్లామ్ ధర్మంలో జిల్ హజ్ నెలకు చాలా ప్రాముఖ్యం ఉంది. మొదటి పదిరోజులు ఇంకా ప్రాముఖ్యం కలవి. వారంలోని ఏడురోజుల్లో శుక్రవారానికి, సంవత్సరం లోని పన్నెండు నెలల్లో రమ జాన్ నెలకు, రమజాన్ లోని 30 రోజుల్లో చివరి పదిరోజులకు ఏవిధంగా ప్రత్యేక ప్రాముఖ్యత ఉందో అదే విధంగా దైవం జిల్ హజ్ నెల లోని మొదటి దశకానికి.. అంటే, మొదటి పది రోజులకూ అలాంటి ప్రత్యేకతనే ప్రసాదిం చాడు. దైవ కారుణ్యం అపారంగా వర్షించే ఈ రోజులలో చేసే ప్రతి సత్కార్యమూ ఎన లేని ప్రాముఖ్యత కలిగి దైవ కృపకు పాత్ర మవుతుంది. మనిషి ఈ దశకంలో చేసిన ఆరాధనలు ప్రీతికరమైనంతగా, మరే ఇతర దినాల్లో చేసిన ఆరాధనలు కూడా దైవానికి అంతగా ప్రీతికరం కావు. అంటే, జిల్ హజ్ నెల మొదటి పది రోజుల్లో చేసే ఆరాధనలు, సత్కార్యాలు దైవానికి మిగతా మొత్తం రోజులూ చేసిన ఆరాధనలు, సత్కార్యాలకంటే ఎక్కువ ప్రీతికరం అన్నమాట. ఈరోజుల్లో పాటించే ఒక్కొక్క రోజా (ఉపవాసం) సంవత్సరం మొత్తం పాటించే రోజాలకు సమానం. 'అరఫా' నాటి ఒక్క రోజా రెండు సంవత్సరాల పాపాలను ప్రక్షాళన చేస్తుంది. ఇందులోని ప్రతిరాత్రి ఆచరించే నఫిల్ లు షబేఖద్ర్ లో ఆచరించే నఫిల్ తో సమానం. అందుకని ఈ రోజుల్లో సత్కార్యాలు ఎక్కువగా ఆచరించే ప్రయత్నం చెయ్యాలి. 'లా ఇలాహ ఇల్లల్లాహ్', 'అల్లాహు అక్బర్ 'అల్ హందులిల్లాహ్ వచ నాలు ఎక్కువగా పఠిస్తూ ఉండాలి.నిజానికి ఇవి హజ్ ఆరాధన కోసం ప్రత్యేకించబడిన రోజులు. ఆర్థిక స్థోమత కలిగినవారు తప్ప అందరూ హజ్ చేయలేరు. కాని అల్లాహ్ తన అపారమైన దయతో ఆ మ హత్తరమైన పుణ్యఫలం పొందగలిగే అవకాశాన్ని అందరికీ ప్రసాదించాడు.జిల్ హజ్ నెల ప్రారంభమవుతూనే, తమ తమ ప్రాంతాల్లో, తమ తమ ఇళ్ళవద్దనే ఉంటూ హాజీలతో ఆత్మీయ సంబంధాన్ని ఏర్పరచుకోవాలి. వారి ఆచరణలను అనుకరించే ప్రయత్నం చెయ్యాలి. ఇదే ఈద్ ఖుర్బానీలోని రహస్యం. హజ్ యాత్రకోసం మక్కాకు వెళ్ళిన హాజీలు జిల్ హజ్ మాసం పదవ తేదీన మినాలో ఖుర్బానీలు సమర్పిస్తారు. స్థోమత లేని కారణంగా హజ్ యాత్ర కోసం మక్కా వెళ్ళ లేకపోయిన ముస్లిములంతా తమ తమ స్వస్థలాల్లో ఇళ్ళవ ద్దనే ఖుర్బానీలు సమర్పి స్తారు. ఏ విధంగానైతే హాజీలు 'ఇహ్రామ్' ధరించిన తరువాత క్షవరం చేయించుకోరో, గోళ్ళు కత్తిరించుకోరో.. అలాగే ఖుర్బానీ ఇవ్వాలని సంక ల్పించుకున్న ముస్లింలు కూడా గోళ్ళు కత్తిరించుకోరు, క్షవరం చేయించుకోరు. అంటే మక్కాకు వెళ్ళిన హాజీలను అనుకరించాలన్నమాట. ఈ విధంగా జిల్ హజ్ నెల మొదటి దశలో సాధ్యమైనంత అధికంగా సత్కార్యాలు ఆచ రించి దైవానుగ్రహాన్ని, అపారమైన కారుణ్యాన్ని పొందడా నికి శక్తివంచనలేని కృషి చేయాలి. మక్కావెళ్ళి హజ్ ఆచరించే అంతటి స్థోమత లేకపోయినా, కనీసం ఈదుల్ అజ్ హా పండుగ వరకు ఈ పదిరోజులను సద్వినియోగం చేసు కుంటే దైవం తన అపార కరుణతో హాజీలతో సమానంగా పుణ్యఫలాన్ని ప్రసాదిస్తాడు. కనుక హజ్ పరమార్థాన్ని అర్థం చేసుకొని, దానికను గుణంగా కర్మలు ఆచరిస్తూ, 'ఈదుల్ అజ్ హా' పర్వది నాన్ని జరుపుకుంటే ఇహ పరలోకాలలో సాఫల్యం పొంద వచ్చు.



-ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్
అధ్యక్షులు మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా

# పెద్దపల్లి డిఏవోగా తూము రవీందర్ పటేల్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 22 :** పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (డీఏవో)గా తూము రవీందర్ పటేల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఆయన అంతర్గాం తహసీల్దార్‌గా పని చేశారు. తాజా బదిలీలో పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా నియమితులయ్యారు. డివిజన్‌లోని 10 మండలాల తహసీల్దార్లను సమన్వయం చేసుకుంటూ రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామ వార్డ్ మెంబర్ బట్టు నవీన్ పటేల్ ఈరోజు తూము రవీందర్ పటేల్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నిధులు పుష్కలం.... నిర్వహణ అద్వాన్నం ...!

**-రాజన్న సన్నిధిలో రాజ్యమేలుతున్న నిర్లక్ష్యం**
**-ఈవో తీరుపై మండిపడుతున్న భక్తజనం**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 22 :** మంచిర్యాల జిల్లా వాసులు రెండవ వేములవాడగా కొలుచుకునే బెల్లంపల్లి మండలంలోని కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తుల నుండి నిధులు పుష్కలంగా సమకూరుతున్నప్పటికీ ఎండోమెంట్ అధికారుల పనితీరు సక్రమంగా లేక నిర్వహణ అద్వాన్నంగా మారిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలో అతి పురాతన శైవ క్షేత్రంగా బుగ్గకు గుర్తింపు ఉంది. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఈ దేవస్థానానికి గతంలో శివరాత్రికి ఒక్కరోజు మాత్రమే భక్తుల తాకిడి కనిపించేది. భక్తి భావం పెంపొందడంతో పాటు ప్రకృతి రమణీయతల మధ్యబుగ్గలో రాజరాజేశ్వరుడు పూజలందుకుంటుడటం తో ప్రస్తుతం ప్రతినిత్యం భక్తుల రద్దీ కనిపిస్తుంది. దేవస్థానంలోని గర్భగుడిలో కొలువైన రాతి శివలింగం పై రెప్పపాటు కాలం కూడా ఆగకుండా జలధార అభిషేకిస్తూ దర్శనమిచ్చే అద్భుత దృశ్యాన్ని శివలీలగా భావించి ఇక్కడికి దూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు. దేవస్థానానికి సమీపాన ఉన్న గిరిజన గ్రామాల ప్రజలు తమ ఆరాధ్య దైవంగా రాజరాజేశ్వరుడిని కొలుస్తారు. చిన్నారులకు తలనీలాల సమర్పణ, వివాహాది శుభకార్యముల పేరిట నిత్యం దేవస్థానానికి ఆదాయం సమకూరుతుంది. భక్తులు హుండీలో వేసే డబ్బులు, వెండి కానుకలతో పాటు విలువైన వెండి ఆభరణాలను దేవస్థానానికి బహుకరిస్తారు. ప్రతి ఏటా శివరాత్రి మూడు రోజులపాటు నిర్వహించే జాతర తో లక్షల్లో ఆదాయం సమకూరుతుంది. భక్తి ప్రాశస్తం, విలువైన ఆదాయాన్ని సమకూర్చి పెడుతున్న ప్రాచీన శైవ క్షేత్రం వద్ద సమస్యలు రాజ్యమేలడం పట్ల భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎండోమెంట్ అధికారులు మాత్రం భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టడం లేదు. సంబంధిత డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు అక్కడి సమస్యలపై కన్నెత్తి కూడా చూడటం లేదని భక్తులు బాహటంగానే విమర్శించడం వారి పనితీరుకు అద్దం పడుతుంది.

**సమయ పాలనకు తూట్లు**

ఎండోమెంట్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంటే దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పని తీరు మరింత అధ్వాన్నంగా ఉందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇన్చార్జి అధికారి కావడంతోనే బుగ్గ దేవస్థానం అభివృద్ధి పై దృష్టి పెట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. కొమురం భీం జిల్లా రెబ్బెన మండలంలోని గంగాపూర్ శ్రీ బాలాజీ దేవస్థానం రెగ్యులర్ కార్యనిర్వాహణాధికారిగా ఉన్న సదరు అధికారికి జిల్లాలోని నాలుగు దేవాలయాలతో పాటు బెల్లంపల్లి శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఇన్చార్జి కార్య నిర్వాహణాధికారిగా బాధ్యతలు కల్పించారు. ప్రాచీనమైన శైవ క్షేత్రమైన ఈ దేవస్థానానికి సదరు అధికారి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. నెలలో కనీసం ఐదు సార్లు దేవస్థానంలో అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాల్సి ఉన్నప్పటికీ నెలలో ఒకటి, రెండుసార్లు కూడా అందుబాటులో ఉండకపోవడంతో భక్తులు అతని పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవస్థాన అభివృద్ధికి పాటు పడాల్సిన కార్యనిర్వాహణాధికారి సక్రమంగా విధులకు హాజరు కాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుంది. అర్చక సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. ఉదయం నాలుగు గంటల నుండి 6.15గంటల వరకు జరగాల్సిన సుప్రభాత సేవ, ప్రభాత హారతి, సర్వదర్శనం, గోపూజ, ప్రాతక్కాల పూజలు నిత్యం జరగడం లేదు. ఉదయం 6 గంటలకు దేవస్థానానికి వచ్చే భక్తులు అర్చకులు రాకపోవడంతో వారే మొక్కులు తీర్చుకొని అసంతృప్తితో వెనుదురుగాల్సిన పరిస్థితులు తప్పడం లేదు. ఈ దేవస్థానంలో నిత్యం భక్తులకు కనీసం తీర్థప్రసాదాలు కూడా అందని పరిస్థితి ఉందంటే దేవస్థానం నిర్వహణపట్ల ఎండోమెంట్ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తుంది.

**భక్తులను వెంటాడుతున్న సమస్యలు**

కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులను సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రధానంగా కోతుల బెడద దేవస్థానానికి వచ్చే భక్తులను భయపెడుతుంది. ఇప్పటికే అనేకమందిని కోతులు తీవ్రంగా గాయపరిచిన సంఘటనలున్నాయి. గత కొన్నేళ్లుగా పెద్దపులి భయం వెంటాడుతోంది. కోనేటిలో స్నానం చేసుకునే మహిళలకు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాటుచేసిన గదికి తలుపులు బిగించకుండా వదిలేయడంతో ఇబ్బందులు పడుతున్నారు. మూత్రశాలలు ఉన్నప్పటికీ అవి ఎందుకూ పనికిరాకుండా పోయాయి. ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు, కార్యనిర్వాహణాధికారి దేవస్థానం వద్ద అందుబాటులో ఉండి భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# రైతులు అధైర్య పడవద్దు..



**-పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తాం**
**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

**చురకలు విలేకరి, గొల్లపల్లి, మే 22 :** వరి మొక్కజొన్న పండించిన రైతులు ఆందోళన చెందవద్దని జిల్లాలో రైతులు పండించిన ధాన్య పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం గొల్లపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్, బోరు బావిని ప్రారంభించారు. అనంతరం మాట్లాడు తూ జగిత్యాల జిల్లాలో ఈ రబీ సీజన్లో పెద్ద మొత్తంలో వరి, మొక్కజొన్న దిగుబడులు వచ్చాయన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, జిల్లాలో పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 2.61లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మిగిలిన ధాన్యం కొనుగోలు చేయడానికి నిత్యం అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంలో పనిచేస్తున్న తాము సమస్యలను చూసి పారిపోయే పరిస్థితి లేదని, సమస్య పరిష్కారం అయ్యే వరకు ముందుకు సాగుతున్నామన్నారు.

## దుబ్బరాజన్న ఆలయంలో
# డాగ్స్క్వాడ్స్‌తో తనిఖీలు



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 22 :** సారంగాపూర్ మండలంలోని పెంబట్ల, కోనాపూర్ గ్రామాల్లో శుక్రవారం దుబ్బరాజన్న ఆలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల పోలీసు అధికారులు, సిబ్బంది డాగ్స్క్వాడ్స్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో, బస్టాండ్, అంగడి బజార్ పరిసరాలు, దుకాణాలు, విగ్రహాల ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. బాంబ్ డిటెక్షన్ టీమ్‌తో పాటు గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల గుర్తింపులో నైపుణ్యం కలిగిన డాగ్ స్క్వాడ్ కుక్కను వినియోగించారు. అనుమానాస్పద ప్రదేశాలు, దుకాణాలు మరియు జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించారు .ముఖ్యంగా గంజాయి సరఫరా జరుగుతుందేమో అన్న అనుమానంతో ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రత్యేక తనిఖీల లక్ష్యం ప్రజా భద్రత, శాంతి భద్రత పరిరక్షణతో పాటు యువతలో మత్తు పదార్థాల వ్యసనం, వాటి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడం, ఈ తనిఖీల ద్వారా ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంపొందించడం మరియు నేరాలను ముందుగానే అరికట్టడం లక్ష్యంగా పోలీసులు కృషి చేస్తున్నారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రతకు కట్టుబడి ఉంది. నేరాల నివారణ, నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందస్తు చర్యలు చేపడుతోంది. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యానికి తీవ్రమైన హానికరమైనవి, సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ప్రజలు గంజాయి వంటి నిషేధిత పదార్థాలను పూర్తిగాబహిష్కరించి, వాటి వినియోగం లేదా సరఫరా గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలి. ఆరోగ్యకరమైన, సురక్షితమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన సాటా సభ్యులు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** హైదరాబాద్ కు చెందిన వీర వెంకమ్మ (67)గత ఇరవై సంవత్సరాలుగా రియాద్ లోని అల్ ఖర్జ్ ప్రాంతంలో ఓ ఇంటి పనిమనిషిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. తన ఇద్దరు కుమార్తెల పెళ్లిళ్ల కోసం ఆర్థికంగా సహాయం చేయాలనే ఆశతో ఆమె గత 12సంవత్సరాలుగా స్వదేశానికి వెళ్లకుండా కష్టపడి పనిచేశారు. ఈ కాలంలో ఆమె కుమార్తెలు ఇద్దరూ వీర వెంకమ్మ వృద్ధ తల్లితో కలిసి భారత్లోనే నివసించేవారు. అయితే ఒకరోజు ఆమె తల్లి మరణ వార్త కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. కుమార్తెల చదువులు, పెళ్లిళ్లు, తల్లి వైద్య చికిత్స కోసం ఎన్నో సంవత్సరాలు కుటుంబానికి దూరంగా గడిపిన వీర వెంకమ్మకు తల్లిమరణం తీవ్ర మనోవేదన కలిగించింది. ఇదిలా ఉండగా, పెద్ద కుమార్తె వివాహ జీవితం కూడా సజావుగా సాగకపోవడంతో ఆమె



ఉపాధికోసం కువైట్కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుటుంబ పరిస్థితులు, కుమార్తె అభ్యర్థనల నేపథ్యంలో వీర వెంకమ్మ చివరకు స్వదేశానికి తిరిగి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఏ విధంగానైనా ఇంటికి చేరుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అయితే స్వదేశానికి వెళ్లాలన్న కోరిక ఉన్నప్పటికీ, ఆమె వద్ద పాస్పోర్ట్ సహా అవసరమైన పత్రాలు ఏవీ లేవు. ఈ విషయాన్ని అల్ ఖర్జ్ లేబర్ కోర్టు, జిఐఓ అల్ ఖర్జ్ అధ్యక్షుడు నాసర్ పొన్నానికి తెలియజేయగా, ఆయన వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించారు. భారత రాయబార కార్యాల కార్యాలయం అనుమతితో వీర వెంకమ్మను ఎంబసీ అధికారులకు అప్పగించారు. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయ్యేలా భారత రాయబార కార్యాలయ అధికారి షకీబ్ విలువైన సహకారం అందించారు. బీఏ మొత్తం మానవ తా కార్యక్రమాన్ని జిఐఓ అల్ ఖర్జ్ అధ్యక్షుడు నాసర్ పొన్నాని సమన్వయం చేసి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా సాట వ్యవస్థాపకుడు మల్లేశన్తో పాటు సాట టీం, రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ, సర్వాణి విద్యాధరణి, గ్లోబల్ తెలుగు నజియా, సాటా ఈస్ట్రన్ అధ్యక్షుడు తేజ పల్లెం, గ్లోబల్ తెలుగు రామిరెడ్డి పామిరెడ్డి మరియు అల్ అల్ ఖర్జ టీం భారత రాయబార కార్యాలయ అధికారుల సేవలను అభినందించారు. సౌదీలో తెలుగు వాళ్ళకు అండగానిలిచే సాటావ్యవస్థ ముందుకు వచ్చి ఆమెకు విమాన ప్రయాణ టికెట్, సమయాను కూలంగా అందించారు. ఆమెకు సహాయం అందించిన మానవతా మిత్రులందరికీ, వారి సహాయానికి సౌదీలో తెలుగు వారంతా మరియు సాటా రియాద్ కోర్ టీం సభ్యులు, కోకిల ఒత్లూరి, ప్రీతి చౌహాన్, మహ మ్మద్ నూరుద్దీన్, యోగేశ్వరరావు వీర వల్లి, అహ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, ముదిగొండ శంకర్, మురళీ క్రిష్ణ బూసి, లోకేష్ తాళ్ల, అబ్దుల్ నయీం ఖయ్యూమ్, అహ్మద్ మోహియు ద్దీన్ రోజ్దార్ సయ్యద్ (అస్లాం), ఫణి కుమార్ అయ్యగారి, పెంటపాటి శ్రీ చరణ్ మహమ్మద్ కమిల్, దూడం సంజీవ్, శేఖర్ పదాల కృతజ్ఞతలు తెలిపారు.